# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 23 జూన్, 2026 | పేజీలు :08


## ప్రతీ ఓటును కాపాడాలి.. బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలి



# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: ఎస్ఐ

**ప్రజా పక్షం /వరంగల్ క్రైమ్ :** తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం, పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పోలీస్ కమిషనర్ వరంగల్ సన్ ప్రీత్ సింగ్ సందేశానుసారం సోమవారం హసన్‌పర్తి పరిధిలోని నేషనల్ హైవే 563 (ఎన్ హెచ్ 563) ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు, డాగ్ స్క్వాడ్,స్నిఫర్ డాగ్స్ బృందం సంయుక్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్ గారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని, డ్రగ్స్ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ముఖ్యమైన అంశాలు డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు ఈ తనిఖీల్లో భాగంగా స్థానిక కిరాణా షాపులు, హోటళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు మరియు వాహనాలను ప్రత్యేకంగా శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజా సహకారం అవసరం మీ ప్రాంతంలో ఎవరైనా డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి.



కఠిన చర్యలు మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ ఏ మహేందర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పోలీస్ సిబ్బంది మరియు అధికారులు, డాగ్ స్క్వాడ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలి




### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనస ప్రసాద్

**ప్రజాపక్షం / వరంగల్ :** రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భూ కబ్జాదారులకుకొమ్ముకాస్తే ఖబార్ధ ర్ అని వరంగల్ జిల్లా సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ పాలకులను హెచ్చరించా రు . సోమవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండల తహసీల్దాదారు కార్యాలయం ముందు సిపి ఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ప్రదాన రహదారిపై నిరసన ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లా డారు . ఈ సందర్భంగా సిపిఐ వరంగల్ జిల్లా స హాయ కార్యదర్శి పనాస ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకోని నివాసి ంచే వాళ్లకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయ్యాలని కోరారు . గీసుగొండ మండలంలోని గొర్రెకుంట గ్రామంలో సర్వే నంబర్ 566 ,573 ప్రభుత్వ భూమిలోసిపిఐ పార్టీ ఆధ్వర్య ంలో నాలుగేళ్ల నుండి గుడిసెలు వేసుకోని నివసిస్తున్న పేద ప్రజలకు పట్టాలిచ్చి పక్కా ఇల్లు ని ర్మించాలని డిమాండ్ చేశారు . గుండ్లసింగారంలో కూల్చివేసిన గుడిసెల స్థలంలోడబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించాలని ,రియాల్ ఎస్టేట్ కబ్జాదారులకు కొమ్ముకాయడం కాంగ్రెస్ పార్టీ ప్ర భుత్వం మానుకోవాలని కోరారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిల ప్రకారం పేద ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టా ,ఇందిరమ్మ ఇల్లు మంజురు చేయ్యాలన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి ,వీరగోని శంకరయ్య ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఇనిగాల శ్వేత ,సబితపాల్గొన్నారు .

## హక్కులు హరిస్తూ కార్మికులకు అన్యాయం




వివరాలు మెయిన్‌లో...

## గుండ్ల సింగారం గుడిసెల కూల్చివేత అమానుషం



మెయిన్‌లో...

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/జనగామ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని జనగామ జిల్లా కలెక్టర్ సంజయ్‌కుమార్ ఝా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వయించారు. అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి వద్ద కలెక్టర్ స్వయంగా వినతులు స్వీకరించారు. జనగామ జిల్లా కేంద్రంలోని 23వ వార్డుకు చెందిన సంతోషిని తమకు ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రజాపాలన ధరఖాస్తులో ఆన్‌లైన్ కానందున ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఇప్పించాలన్నారు. రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామానికి చెందిన జిట్లె శోభ తన 6 ఎకరాల 20 గుంటల భూమికి గాను పట్టా పాస్ బుక్లో 4 ఎకరాల 24 గుంటల భూమి మాత్రమే నమోదైందని, ఇంకా రెండు ఎకరాల భూమి రికార్డులో నమోదు కాలేదన్నారు. రెండు ఎకరాల భూమి సైతం పట్టా పాస్‌బుక్‌లో నమోదు చేయించాలని కోరారు. బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మల్లవరం బుచ్చిరెడ్డి రెవెన్యూ పరిధిలో గల తన సొంత భూమి ఒక ఎకరం 21 గుంటల భూమి నుండి 20 గుంటలు అక్రమంగా చేయించుకున్నారని పట్టా చేయాలని కోరారు. చీటూరు గ్రామానికి చెందిన ఎస్ అనూష తాను చాలా పేద కుటుంబానికి చెందిన వ్యక్తినని అంగన్‌వాడీ సెంటర్ 1లో ఆయా పోస్టు ఖాళీగా ఉన్నందున తనకు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పరిష్కరిస్తుందని, ఏదీ పెండింగ్ లేకుండా ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టు తిరగకుండా అర్జీలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లా పరిషత్ సిఈఓ రంగారావు, డిఆర్‌డిఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పిడి మాతృనాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఓ అధికారిపై దూసుకెళ్లిన లారీ...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిటిఓ వెంకన్న మృతి

**ప్రజాపక్షం/గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్‌లోని ఆర్‌టిఓ కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న ఆర్‌టివో వెంకన్న ఇసుక లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే చెల్పూర్ ఆర్‌టిఓ కార్యాలయం ముందు ఇసుక లారీలను తనిఖీ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఓ లారీ ఆర్‌టిఓ వెంకన్నపై నుండి వెళ్ళింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రవాణా శాఖ అధికారులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని భూపాలపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే అధికారిగా గుర్తింపు



పొందిన వెంకన్న మృతి పట్ల జిల్లా యంత్రాంగం, రవాణా శాఖ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్‌టిఓ కార్యాలయంలో విషాద చాయలు అలుముకున్నాయి. కాగా వెంకన్న కేవలం 15 రోజుల క్రితమే ఆర్‌టిఓగా బదిలీపై ఈ ప్రాంతానికి వచ్చినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఆయన మృతిపై సంతాపం వ్యక్తం చేశారు.

## నెక్కొండలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల కేంద్రంలోని సమీకృత బాలల వికాస సేవల పరిధిలోని పిజిసిఆర్‌టి కేంద్రంలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ పోస్ట్(1), ల్యాబ్ టెక్నీషియన్(ఎంఎల్‌టి) పోస్ట్(1) భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇంగ్లీష్ పోస్ట్‌కు డిగ్రీ, బిఎడ్, ఎంఎ(ఇంగ్లీష్) అర్హతతో పాటు కనీసం 50 శాతం మార్కులు ఉండాలి. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు ఎండి పాథాలజీ, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, ఎంఎస్‌సి మైక్రోబయాలజి, బి ఫార్మసీ, ఎంబిబిఎస్, బిహెచ్‌ఎంఎస్ తదితర అర్హతలు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 27వ తేదీ సాయంత్రం 4.30 గంటలలోపు నెక్కొండ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాలకు సంబంధిత కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు కోరారు.

## 23 నుండి 30 వరకు విత్తన మేళా

**ప్రజాపక్షం/జనగామ :**రైతులు నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారేఇ కె అంబిక సోని తెలిపారు. నాణ్యమైన విత్తనా సరఫరా లక్ష్యంగా ఈ నెల 23 నుండి 30 వరకు అన్ని రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వయించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమే మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న ఈ విత్తన మేళా ద్వారా రైతులు తమ మండల పరిధిలోని రైతు వేదికల వద్దనే నాణ్యమైన విత్తనాలను పొందే అవకాశం కలుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి ప్రోత్సహిస్తున్న బిపిటి ఆర్ఎన్ఆర్, హెచ్‌ఎంటి సోనా, కెఎన్‌ఎం 1638, కెఎన్‌ఎం 7715 డబ్ల్యూజిఎల్ 44, జై శ్రీరామ్ వంటి విత్తనాలు ఎక్కువగా వినియోగించాలన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న రైతు వేదికలలో మంగళవారం నుండి విత్తన మేళా కార్యక్రమం ప్రారంభం కానుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ సాంకేతిక సూచనలు పొందాలని కోరారు.

## నివాళులు అర్పించిన తీగల దయాకర్ గౌడ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని రామరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ యూత్ నాయకుడు నారగోని పరుశరాములు అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, నాయకులు వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారి వెంట గ్రామ ఇంచార్జి కుతాటి నర్సింహులు, మండల నాయకులు బిక్షపతి, శ్రీను, గ్రామ సర్పంచ్ బోయిని మహేందర్, ఆగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు దాసగాని భరత్, సోమిరెడ్డి, నర్సింహులు, నర్సింహ, నాగరాజు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే అందరి లక్ష్యం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే మనందరి ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకోని మత్తు పదార్థాల నియంత్రణ విభాగమైన తెలంగాణ ఈగల్ ఫోర్స్ విభాగం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం కల్పిస్తూ నూతనంగా రూపోందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమషనర్ సోమవారం అవిష్కరించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నేటి నుండి వారం రోజులు పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిర్వహించే అవగాహన కార్యక్రమాలపై వరంగల్ పోలీస్ కమిషనర్ సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ముమ్మరంగా ప్రచారం కోనసాగించాలని, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను పెద్ద సంఖ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పనిచేసే సైనికుడిగా విద్యార్థులను తీర్చిదిద్దాలని, యువతను మత్తు బానిసలుగా మారకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యతని వరంగల్ పోలీస్ కమిషనర్ tతెలియజేసారు. అనంతరం తెలంగాణ ఈగల్ ఫోర్స్ జారీ చేసిన "ఐయామ్ ఏ యాంటీ డ్రగ్స్ సోల్జర" ఫోటో బూత్‌లో పోలీస్ కమిషనర్ ఫోటో దిగి యువతకు స్ఫూర్తినిచ్చారు. ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్, ఏసిపిలు డేవిడ్ రాజు, జాన్‌నర్సింహులు, వెంకటేష్, ఇన్స్‌స్పెక్టర్ సంజీవ్ రావు, దామెదార్ రెడ్డి, మల్లయ్య,సురేష్ పాల్గోన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

### హసన్‌పర్తి ఇన్స్‌పెక్టర్ మహేందర్

**ప్రజా పక్షం /వరంగల్ క్రైమ్ :** తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం, పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పోలీస్ కమిషనర్ వరంగల్ సన్‌ప్రీత్ సింగ్ సందేశానుసారం సోమవారం హసన్‌పర్తి పరిధిలోని నేషనల్ హైవే 563 (ఎన్ హెచ్ 563) ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు, డాగ్ స్క్వాడ్,స్నిఫర్ డాగ్స్ బృందం సంయుక్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్ గారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని, డ్రగ్స్ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ముఖ్యమైన అంశాలు డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు ఈ తనిఖీల్లో భాగంగా స్థానిక కిరాణా షాపులు, హోటళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు మరియు వాహనాలను ప్రత్యేకంగా శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజా సహకారం అవసరం మీ ప్రాంతంలో ఎవరైనా డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి.కఠిన చర్యలు మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ ఏ మహేందర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పోలీస్ సిబ్బంది , అధికారులు, డాగ్ స్క్వాడ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీలు మరిచి.. వ్యక్తిగత విమర్శలా?

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి, టీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలను వెంటనే మానుకోవాలని, ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై సమాధానం చెప్పాల్సిన కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలు, రాజకీయ దుష్ప్రచారాలకు పాల్పడడం సరికాదని టీఆర్ఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్‌చార్జి లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కాంగ్రెస్ నేతలపై ఫైర్ అయ్యారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం విమర్శలను పక్కదారి పట్టించేందుకు వ్యక్తిగత ఆరోపణలకు దిగుతోందని ఆరోపించారు.

**వరంగల్ అభివృద్ధి ఎక్కడ?: పర్లపల్లి శ్రీశైలం**

వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని టీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం డిమాండ్ చేశారు. వరంగల్ మాస్టర్ ప్లాన్, తాగునీటి సమస్య పరిష్కారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు ఉద్యోగాల కల్పన వంటి కీలక అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా వరంగల్‌కు తాగునీరు అందిస్తామని చెప్పిన హామీ నెరవేరలేదని విమర్శించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 90 శాతం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేసిన ఆయన, జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

**కవితకు క్షమాపణ చెప్పాలి.. లేకపోతే కాంగ్రెస్‌ను వెంటాడుతాం: చిలక ప్రవీణ్**

టీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలక ప్రవీణ్ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు అనుచితమని ఆరోపించారు. మహిళా నాయకురాలిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన వారితో వెంటనే క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ బిల్లులు పెట్టి నడదు డ్రా

**ప్రజాపక్షం /నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ చెందిన వార్డ్ మెంబర్లు గోనెల రమేష్,పసుల ఎలీషా ఆనంద్ పత్రిక సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కాలనీలోని సైడ్ కాలువలు అస్తవ్యస్తంగా ఉందని శుభ్రం చేయడం లేదని ఆరోపించారు. నడికూడ గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్న సాయిని బిక్షపతి గ్రామ సర్పంచ్ ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడుస్తున్న, ఇప్పటివరకు సాధారణ గ్రామసభ నిర్వహించ లేదని గ్రామసభ గురించి వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు ఎప్పుడు గ్రామపంచాయతీ నిధుల గురించి అడిగిన సమాధానం దాటవేస్తూ,మభ్యపెడుతూ వస్తున్నారని నడికూడ గ్రామపంచాయతీ నల్ల బిల్లులు,ఇంటి పన్నులు,వసూలు చేసిన *4,65,218*రూ.లు తన సొంత ప్రయోజనాలకు వాడుకుంటూ, నడికూడ గ్రామమునకు మంజూరైన బిల్లులు పని చేయకుండానే నకిలీ బిల్లులు పెట్టి రూ.లు డ్రా చేసుకొని లెక్కలు చెప్పడం లేదని పేర్కొన్నారు. పనిచేయకుండానే డ్రా చేసిన బిల్లుల వివరాలు.. 21.5.2026 రోజున నర్సరీ విత్తనాలపై 45,200.,ఎల్ఈడి లైట్ల పై 1,0055 6రూ .లు, బతుకమ్మ ఖర్చులపై 1,15,000రూ.లు, ఎలక్ట్రిడ్ నంబర్స్ ఎలక్షన్స్ పై 1,61,450రూ.లు, డీజిల్ బ్లీచింగ్ పౌడర్ పై 2, 55,959రూ.లు, బ్లీచింగ్ బ్యాగ్స్ పై 56,759 రూ.లు,పైప్ లైన్ లీకేజీలపై 50,800రూ.లు,సిబ్బంది శాలరీ పై 19 ,000రూ.లు,డోజర్ వర్క్ పై 72,087 రూ.లు,మోటర్ రిపేర్ లపై 1,61,570రూ.లు అని మొత్తం రూ.లు డ్రా చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ నడికూడ గ్రామ ప్రజలను మోసం చేస్తూ మభ్యపరుస్తున్నారని ఈ బిల్లులపై సంబంధిత అధికారులు చట్టపరమైన ఎంక్వయిరీ చేయించి నిధులను స్వాధీన పరుచుకొని గ్రామపంచాయతీ అభివృద్ధికి కేటాయించి ఇతనిని వెంటనే ఇక్కడి నుండి బదిలీ చేసి కొత్త కార్యదర్శిని నియమించాలని కోరుతున్నారు.

## పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల విరాళం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :**ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాజీపేట (దర్గా) జాగీర్‌లో ఐ లవ్ రీడింగ్ ఐ లైక్ లైబ్రరీ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పాఠశాల గ్రంథాలయానికి పలు విలువైన పుస్తకాలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పుస్తక పఠనం విజ్ఞానాన్ని విస్తరించడమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సృజనాత్మకత పెంపొందించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించిన నిమ్మల శ్రీనివాస్ రాగి ఇడ్లీని రుచి చూసి, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, ఫిజికల్ డైరెక్టర్ సతీష్ పాల్, ఉపాధ్యాయులు రామ్ గోపాల్, రాజు, సునీత, స్నేహలత రెడ్డి, సాయి కృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.పుస్తకం చేతిలో ఉంటే విజ్ఞానం మన వెంట ఉంటుంది; గ్రంథాలయం మన భవిష్యత్తుకు మార్గదర్శిగా నిలుస్తుంది అని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ

**ప్రజాపక్షం/నెక్కొండ:**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం(జూన్ 26) సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నెక్కొండలోని విద్యోదయ హైస్కూల్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నెక్కొండ సిఐ సన్నాయిల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ ప్రసంగాలు, నాటికలు, అవగాహన గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సిఐ సన్నాయిల శ్రీనివాస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజంలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, యువత సురక్షిత భవిష్యత్తు కోసం సామాజిక భాగస్వామ్యం అవసరమని కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల నియంత్రణకు కృషి

**ప్రజాపక్షం/మరిపెడ:** నకిలీ,బిటి పత్తి విత్తనల బెడద పెరిగి రైతులు భారీగా నష్టపోతున్న క్రమంలో,ఇటివల పత్రికలలో వరుస కథనాలు వేలువడుతున్న నేపధ్యంలో అధికారులు వరుస దాడులు చేసి వాటి నియంత్రణకు కృషి చేస్తున్నరు.ఈ క్రమంలో పోలీసులు జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాలతో మరిపెడ మండల పరిధిలోని గుండేపూడి గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి భారీగా నకిలి పత్తి విత్తనాలు పట్టుకోని కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నరు.ఈ సందర్బంగా సోమవారం గ్రామంలోని రైతులు కృతజ్ఞతగా ఎస్పి శభరీష్ చిత్రపటనికీ పాలభిషేకం చేసి,పోలీసుల చర్యల పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో సోమవారం వివేక రైతు ఉత్పత్తిదారుల సంఘం నుండి ఉచితంగా వరి విత్తనాలు పొందిన బండారుగూడెం అడవిరామవరం గిరిజన రైతులు సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు సోయం చెన్నారావు కురసం శ్రీను సోయం సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, తమ వివేక ఎఫ్‌పిఓ సంఘం నుండి సుమారు మూడు వందల ఎకరాలకు ఫౌండేషన్ తరగతి బీపీటీ 5204 సన్న రకం వరి వంగడం విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసి తమకు విత్తనాల కొనుగోలు ఖర్చు ఆర్థిక భారాన్ని లేకుండా చేసినందుకు కృతజ్ఞతగా మంత్రి సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అన్నారు. నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి, సాంబశివరెడ్డిని రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బండారు గూడెం, అకినేపల్లి మల్లారం గ్రామాలకు చెందిన రైతులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించండి

### బల్దియా అదనపు కమిషనర్ జోనా



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు. సోమవారం ప్రజావాణి(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను పరిష్కారనార్థం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 26, ఇంజనీరింగ్ 19, రెవెన్యూ 07, హెల్త్, శానిటేషన్ 07, నీటి సరఫరా 05, మొత్తం 64గా వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఎఫ్‌క్ష శంకర్‌లింగం, ఇన్‌చార్జ్ సిపి రవీందర్ రాడేకర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్‌లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు, ఈఈ సంజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనమేళాను సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి వ్యవసాయ శాఖ డివిజన్‌లోని అన్ని మండల కేంద్రాలలో నిర్వహించే విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ అపర్ణ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ నేటి నుండి 30 వరకు అన్ని రైతు వేదికలో విత్తన మేళా నిర్వహించుటకు వ్యవసాయ సంచాలకులు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రైతులకు తమ పరిధిలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనాలు అందించుటకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వం ఏడు రకాల సన్న ధాన్యాలను సాగు చేసే విధంగా బోనస్ ప్రకటించి రైతులను సాగుకు సమాయత్తం చేస్తుందన్నారు. బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటీ సోనా, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715, డబ్ల్యూజీఎల్ 44, జై శ్రీరాం వంటి ఏడు సన్న రకాలను ప్రోత్సహిస్తుందని వీటితోపాటు ప్రభుత్వం నానో యూరియా నానో డీఏపీ వంటి రసాయనిక ఎరువులను ప్రోత్సహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పాలకుర్తి డివిజన్‌లోని రైతులందరు రైతు వేదికలలో పాల్గొని వారికి అవసరమైనటువంటి సన్న రకాల ధాన్యాలను కొనుగోలు చేస్తూ సాగు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# ఉప సర్పంచులకు గౌరవ వేతనం ఇవ్వాలి

### ఉప సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడుబొట్ల కార్తీక్



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :ఉప సర్పంచులకు గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతూ ఉప సర్పంచ్ల చెక్కు పవర్ రద్దు పై ప్రభుత్వం స్పందించాలని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉప సర్పంచ్ ల ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో హలో ఉప ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ పోస్టర్ ను స్థానిక అంబేద్కర్ సెంటర్లో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ హాజరై తనంతరం మాట్లాడుతూ గత 20 రోజులుగా వార్త పత్రికల్లో ఉప సర్పంచ్ ల చెక్ పవర్ రద్దు పై వస్తున్న వార్తలను ఖండించాలని, ఈ సందర్భంగా కార్తీక్ ప్రభుత్వాన్ని కోరారు లేని యెడల జూన్ 25 న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద నిరసన దీక్ష చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఉప సర్పంచ్ ల ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్ లతో పాటు ఉప సర్పంచ్ లకు కూడా ప్రత్యేక విధులు శిలపలక పై పేర్లు తీర్మానాలు పై సంతకాలు చేశారు. ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలని వారు అన్నారు. ఈ సందర్బంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి శంకర్, చెమ్మల సుధీర్, స్వర్ణలత శ్రవణ్, వివిధ మండలాల అధ్యక్షులు పిండి ప్రభాకర్, కృష్ణ, నాగరాజు, శ్రీజ సంతోష్, శంకర్, కమలాకర్ వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ అన్నారు . సోమవారం మండలంలోని నారక్కపేట గ్రామంలోని ఎస్సి కాలనీ సిసి రోడ్డు నిర్మాణానికి ఎస్సి సబ్‌ప్లాన్‌లో నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి నిధులు మంజురు కావడంతో పనులను ప్రారంభించారు . ఈ సందర్బంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ మాట్లాడుతూ దళిత కాలనీలను అభివృద్ధి పరిచేందుకు ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు . ప్రజాపాలనలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు ఏర్పాడకుండా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు . అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర సంక్షేమ ఫలాలు అందించేందుకు కార్యకర్తలు పని చేయ్యాలని ,ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రజలకు చేరవేయ్యాలని కోరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెపసిడెంటు వైనాల అశోక్ ,కదురు కట్టయ్య ,గ్రామ సర్పంచు దండెం సంపత్ ,గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు పోగుల కుమారస్వామి ,వార్డు సభ్యులు దార అనిత ,భూంపెల్లి శ్రీనివాస్ ,మెరుగు శివ ,అడుప చంద్రకళ ,రాజు ,మాజీ ఉప సర్పంచు వడ్లూరి రమేష్ ,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మాస్సెన్ ,పార్టీ నాయకులు దండెం రవీంధర్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

# నట్టల నివారణపై మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం



**ప్రజాపక్షం/నెక్కొండ:**ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రహేలా తస్వీర్, డాక్టర్ సుమన్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ 16 నుండి జులై 31 వరకు నిర్వహించనున్న స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌పై విస్తృతంగా చర్చించారు. డయేరియా వ్యాధి రాకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రమైన తాగునీటి వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అదే విధంగా జూన్ 28న నిర్వహించనున్న పోలీయో ఆదివారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నెక్కొండ మండలంలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయాలని వైద్యాధికారులు పేర్కొన్నారు. జూలై 13న నిర్వహించనున్న జాతీయ నట్టల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు నులి పురుగుల నివారణ మందులు అందించే కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించారు. కడుపులో నులిపురుగులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొదించడం, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసిడిఎస్ సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ఎంపిడిఓ డాక్టర్ యాసం లావణ్య, ఎంఈఓ బి రవికుమార్, అలంకానిపేట వైద్యాధికారి డాక్టర్ అఖిల్, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ రాహుల్, పిహెచ్ఎన్ డి అన్నమేరీ, హెల్త్ అసిస్టెంట్ ఎం రవిచందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్ కె మల్లేశం, స్టాఫ్ నర్స్ అర్చన, సిఆర్‌పి ఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండి యూనస్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ నాయకులతో కలిసి మండల విద్య శాఖ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండి యునస్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశా లలు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి,పాఠశాల లోనే పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని అన్నారు. మార్కెట్ రేట్ కంటే అదనంగా ధరలు పెంచి అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు భారాన్ని మోపుతున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రులు పిల్లల చదువు కోసం తమ రెక్కలు ముక్కలు చేసుకొని కష్ట పడుతుంటే వారి శ్రమను ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజుల పెంచుతూ,యూనిఫామ్ రూపంలో పాఠ్య పుస్తకాల రూపంలో సామాన్య ప్రజలను దోచుకుంటున్నాయని అయన మండిపడ్డారు. ప్రైవేట్ పాఠశా లల్లో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తే సహించేది లేదన్నారు. దీనిపై సంబంధిత విద్యా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టి ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యంపై చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చెసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు పస్తం పృథ్వీరాజ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేశం, తుడి రేణుబాబు, పసుల దానియెల్, ఏఐవైఎఫ్ నాయకుడు ,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** రాష్ట్రంలో అర్హైలెన పేద ప్రజలందరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ అన్నారు . సోమవారం మండలంలోని రుద్రగూడెం గ్రామంలో గాదె అనితమల్లారెడ్డిలకు మంజురైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గోని మాట్లాడారు . ఈ సందర్బంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజురి చేయడం జరిగిందన్నారు . ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంపై నర్సంపేట ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి అనునిత్యం పర్యవేక్షణ చేస్తున్నారని చెప్పారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కోసం లబ్ధిదారులను ఎంపిక జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి కందుల లక్ష్మి ,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి ,మండల ఎస్సీసెల్ ఉపాధ్యాక్షుడు గంధం కుమార్ (చోటు ) ,ఇందిరమ్మ కమిటి సభ్యులు లకిడి శివాజీ ,మాజీ ఉప సర్పంచు బైకాని శివకోటి ,మండల సోషల్‌మీడియా ఇంచార్జీ గద్దల సురేష్ ,పార్టీ సీనియార్ నాయకులు రఘుసాల హన్మంతు ,వక్కల బాలరాజు ,అజ్మీర రాజేంధర్ ,వక్కల రమేష్ ,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు .

## మంచినీటి సమస్య వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఓరుగంటి సారంగపాణి నగర్(ఓఎస్ నగర్)లో గత వారం రోజులుగా మంచినీరు రావట్లేదని ప్రజలు తాగునీటికి సిబ్బంది పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, రామన్నపేట ఏరియా కార్యదర్శి సింగారపు బాబు అన్నారు. సోమవారం గ్రీవెన్స సెల్‌లో వైఎస్ నగర వాసులతో బైఠాయించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా సింగారపు బాబు మాట్లాడుతూ ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల మున్సిపల్ అధికారులు ఉదాసీనత విడనాడాలని కోరారు. మంచినీళ్ల సౌకర్యం కల్పించాలని గత అనేక సందర్భాల్లో మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నా అనేక వినతి పత్రాలు సమర్పించిన కూడా చేస్తాం, చూస్తాం అంటూ కాలం వెల్లదీస్తున్నారు గాని సమస్య మాత్రం పరిష్కరించట్లేదని విమర్శించారు. సంబంధిత అధికారులకు ఫోన్లు చేసినా కూడా ఆ సంబంధిత అధికారులు ఎత్తకుండా ఉంటున్నారు. పేద ప్రజలు నివసించే వాడల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదని తెలిపారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి మంచినీటీ సరఫరా సక్రమంగా జరిగేటట్లు చూడాలని, లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వలదాసు దుర్గయ్య, ఓఎస్ నగర్ కార్యకర్తలు వరమ్మ, మల్లికాంబ, మైదం ఆండాళ్లు, పద్మ, బిట్టు చంద్రకళ, హసీమ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవతోనే సంతృప్తి

**ప్రజాపక్షం/జనగామ :** సమాజంలోని అవసరార్థులకు అందించే సేవల ద్వారానే నిజమైన సంతృప్తి లభిస్తుందని లయన్స్ 320 ఎఫ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు. ఆదివారం రాత్రి జనగామలోని మార్కండేయ దేవాలయ పంక్షన్ హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ అబాద్ 36వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానిని చంద్రశేఖర్ ఆర్య ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. క్లబ్ ప్రస్తుత అధ్యక్షులు కారంపూడి సత్యనారయణ అధ్యక్షత వహించగా డాక్టర్ చంద్రశేకర్ ఆర్య లయన్స్ క్లబ్‌లు నిర్వయించాల్సిన సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. మూడున్నర దశాబ్ధాలుగా లయన్ క్లబ్ జనగామ అబాద్ అనేక సేవలు అందిస్తుందన్నారు. గవర్నర్‌గా ఎలెక్ట్ అయిన నరహరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో జిల్లాలో చేయవలసిన కార్యక్రమాలను వివరించారు. అబాద్ క్యాబినెట్‌లో ఉన్న 15 మంది అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వయిస్తున్నారన్నారు. 36వ క్లబ్ అధ్యక్షులుగా వనమాల సోమయ్య చేత పుట్ట హరికిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. పూర్వ గవర్నర్ డాక్టర్ కొండపల్లి సుధాకర్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించగా పూర్వ గవర్నర్లు డాక్టర్ లవకుమార్‌రెడ్డి, కన్నా పరశురాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రేవూరి రమణారెడ్డి, సొప్పరి సోమయ్య, బిక్షపతి, వి శారద, టి వెంకటరెడ్డి, జోన్ ఛైర్మన్ కన్నా శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, పజ్జూరి గోపయ్య, జయహరి, నాగబండి రవీందర్, కుర్రెముల యాదగిరి, దోర్నాల వెంకటేశ్వర్లు, శ్రీరాం శ్రీనివాస్ పాల్గొన్నారు. నూతన అధ్యక్షులుగా వనమాల సోమయ్య ఎన్నుకోగా ప్రమాణ స్వీకారం చేయించారు.

# రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహణ

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి ఈ నెల 30 వరకు మండలంలోని తరిగొప్పుల రైతు వేదిక , అబ్దుల్ నాగారం రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహించబడుతుందని ఏవో విక్రమ్ మనోహిత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన మేళాలో రైతులకు ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచబడుతాయని, వరి, పప్పు ధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల పంటలు, చిరుధాన్యాల విత్తనాలను రైతులు తమ అవసరాలకు అనుగుణంగా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. సమతుల్య ఎరువుల యాజమాన్యం, పంట వైవిధ్యీకరణ, నాణ్యమైన విత్తనాల ఎంపిక, పంటల సాగు, సాంకేతికతపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తారని, మండలంలోని రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తరిగొప్పుల రైతు వేదిక అబ్దుల్ నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించే విత్తన మేళాకు హాజరై నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి అదిక దిడుబడులు సాధించాలని కోరారు.

# మండల ఉపసర్పంచ్‌ల ఫోరం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల ఉపసర్పంచ్‌ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతోపాటు జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా కార్యదర్శిగా కొత్వాల కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల ఉప సర్పంచ్‌ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కమిటీ గౌరవ అద్యక్షులుగా సుధీర్ రెడ్డి, ఫోరం అద్యక్షులుగా యాదగిరి, ఉపాద్యక్షులుగా ఐలయ్య, మండల ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా మధు, కోశాధికారిగా వీరస్వామి ఎన్నికయ్యారు. సలహాదారులుగా విజయ కుమార్, రాజు, మనోహర్, రాజు, పార్వతి, కార్యవర్గ సభ్యులుగా రాకేష్, సత్తమ్మ, సమ్మయ్య, పద్మ, యాకయ్య, జగన్, తదితరులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిఐ వెంకన్న మృతి అత్యంత బాధాకరం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లిలో విధి నిర్వహణలో ఉండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) వెంకన్న మృతి చెందడం అత్యంత విషాదకరమని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. భూపాలపల్లి రవాణా శాఖ కార్యాలయం సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో టిప్పర్ వాహనం ఢీ కొనడంతో ఎంవీఐ వెంకన్న అక్కడికక్కడే మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. వెంకన్న మృతి పట్ల శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు.

# పేదలకు పట్టాలు, ఇళ్లు ఇవ్వాలి

## డబుల్ బెడ్రూం ఇళ్లను వెంటనే కేటాయించాలి




**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** పేదలకు ఇంటి స్థలాలు పట్టాలు మంజూరు చేసి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, నిర్మాణం పూర్తయిన డబుల్‌బెడ్రూం ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా డిమాండ్ చేశారు. ఖిలా వరంగల్ మండల సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వేలాది మంది పేదలు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం ఇంటి స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా నిర్మించి ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని, లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. పేదల ఇళ్ల కూల్చివేతలను నిలిపివేయాలని కోరారు. ఈ నెల 27న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్, సంగీ ఎలేందర్, ఓర్సు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 65 దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్య పరుష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు జాప్యం చేయకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. వచ్చే సోమవారం వరకు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వా రా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. దరఖాస్తులపై ఆయా శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. పరిష్కారంలో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వివేక ఎఫ్‌పిఓ సేవలు

## జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి



**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సహకారంతో గిరిజన పేద రైతులను ఆదుకునేందుకు పలు కార్యక్రమాలను వివేక రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పిఓ) నిర్వహిస్తోందని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. సోమవారం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో స్థానిక వివేక రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయ ప్రాంగణంలో బండారుగూడెం, అకినేపల్లి మల్లారం గ్రామాలలో ఎంపిక చేసిన చిన్న సన్నకారు గిరిజన రైతులకు ఉచితంగా వరి విత్తనాలను సాంబశివరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి సీతక్క ఆదేశాలతో రైతులకు ఉచిత వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం సీజన్ లో వ్యవసాయ శాఖ సూచించిన ఏడు సన్న రకాలలో ప్రధానమైన బిపిటి 5204 సాంబమసూరి సన్నరకం దాన్యం విత్తనాలు ఆరుద్ర కార్తె ప్రారంభం రోజున పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకోసం సహకరించిన అన్నపూర్ణ సీడ్స్ అండ్ ఫామ్స్ యజమాని చందుపట్ల వేణుగోపాల్ రెడ్డి కి వివేకా ఎఫ్ పి ఓ సభ్యులకు సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గడచిన సంవత్సరం వర్షాకాలం గిరిజన రైతులకు ఎనిమిది వందల ఎకరాలకు వరి విత్తనాలను మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్ అప్పటి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ చేతుల మీదుగా పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత సంవత్సరం వానాకాలం సీజన్ లో వ్యవసాయ శాఖ సూచించిన బిపిటి 5204 సన్న రకం వరి విత్తనాలను మూడు వందల ఎకరాలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతు సోదరులు తెలంగాణ ప్రభుత్వం సూచించిన విధంగా ఎంపిక చేసిన ఏడు రకాల సన్న ధాన్యాన్ని సాగు చేసి క్వింటాల్ ఐదు వందల రూపాయలు బోనస్ పొందాలని రైతులకు సూచించారు. అనంతరం బండారు గూడెం అకినేపల్లి మల్లారం అడవి రామవరం టి.కొత్తగూడెం గ్రామాలకు చెందిన రైతులకు ఉచిత వరి విత్తనాల కిట్స్ ను సాంబశివరెడ్డి పంపిణీ చేశారు.

# ప్రజల దాహార్తి తీర్చిన సర్పంచ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో పాడై పనికి రాకుండా ఉన్న బోరింగులను గుర్తించి వాటిని మరమ్మత్తులు చేయించి తిరిగి వాడుకలోకి తీసుకువచ్చిన గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. తాగునీటి సమస్య తీవ్రంగా మారిన నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన సర్పంచ్, పాడైన బోరింగులను బాగు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి దాహార్తి తీరిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్ మైదం జోగేశ్వర్‌కు గ్రామస్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ మైదం జోగేశ్వర్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని చిన్నమడూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ పరిశీలించారు. భోజనం నాణ్యత, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికి అందిస్తున్న ఆహార నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించా రు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై శ్రావణ్ కుమార్ సూచించారు. మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ తెలంగాణ ఈగల్ టీం సభ్యులు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం పాటు ఇతరులను కూడా అప్రమత్తం చేయాలని వారు సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు కట్టుబడి ఉన్నారని మత్తు పదార్థాల అక్రమ రవాణా విక్రయాల వినియోగంపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వీడీసీ చైర్మన్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్ మెంబర్స్ తాండ్ర భరత్, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ ఎల్ల స్వామి, గ్రామ ప్రజలు కొత్తకొండ గంగాధర్, యే నగందుల భాస్కర్, ఉపాధ్యాయులు ఇంజమూరి శ్రీలత పారునంది పార్నంది సుకుమారి వంటేరు మైపాల్ రెడ్డి, గూడూరు అనిత జువ్వారపు మల్లేష్, భూనోతు గోర్సింగ్, దొంతుల కమలాకర్ స్వర్గం ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సింగరేణిలో బొగ్గు రవాణా

## డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సింగరేణి బొగ్గు రవాణా అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా రవాణా జరుగుతుందని డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) వెంకన్న జాదవ్ తెలిపారు. సోమవారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా ఒసి2 ఉపరితల గనిలోని లోడింగ్ బంకర్‌ను పరిశీలించి, అక్కడి కార్యకలాపాలను సమీక్షించారు. గనిలో పనిచేస్తున్న సిబ్బందిని వారి విధులు, బొగ్గు లోడింగ్ ప్రక్రియ, భద్రతా చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్ మాట్లాడుతూ, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి దశను అత్యంత పకడ్బందీగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఇటీవల కొన్ని మీడియా వేదికల్లో సింగరేణి బొగ్గు చోరీకి గురవుతోందని, బొగ్గు కనిపించడం లేదని వస్తున్న కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. సంస్థలో బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, రవాణా, విక్రయాలకు సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తిగా డిజిటల్ వ్యవస్థల ఆధారంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు.గనుల్లో బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి టన్ను బొగ్గుకు సంబంధించిన సమాచారం ఎస్ఎపి, కోల్ నెట్ తదితర ఆన్‌లైన్ వ్యవస్థల ద్వారా నమోదు అవుతుందని తెలిపారు. సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. రోడ్డు మార్గంలో బొగ్గు రవాణా చేసే ప్రతి వాహనాన్ని ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్‌ల వద్ద తూకం వేస్తున్నామని, ఆర్‌ఎఫ్ఐడి ఆధారిత బూమ్ బ్యారియర్లు, జిపిఎ/జిపిఆర్ ఎస్ ట్రాకింగ్, జియోఫన్సింగ్ వ్యవస్థలు ద్వారా వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమం లో కేటీకే ఓ సి2 శ్యామ్ సుందర్, డీజీఎం (క్వాలిటీ) కృష్ణ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్, ఎన్విరాల్మెంట్ ఆఫీసర్ టి. పోషమల్లు, గని మేనేజర్ రమాకాంత్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయికృష్ణ పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్‌కు బదులుగా డిజిగ్నేషన్ బోర్డు

**ప్రజాపక్షం/ములుగు;** ములుగు జిల్లాలో ఓ జిల్లా స్థాయి అధికారి అధికార వాహనంపై రిజిస్ట్రేషన్ నెంబర్ స్పష్టంగా కనిపించకుండా "DRDO/DRDA MULUGU" బోర్డు అమర్చుకుని తిరుగుతున్న ఘటన చర్చనీయాంశమైంది. వాహనం డిఆర్‌డిఓ విభాగానికి చెందిన అధికారిదని స్థానికులు చెబుతున్నారు. మోటార్ వెహికిల్స్ చట్టం ప్రకారం ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించాలి. దానిని కప్పి వేయడం నిబంధనల ఉల్లంఘనగా నిపుణులు పేర్కొంటున్నారు. అదేవిధంగా, సంబంధిత వాహనం వైట్ నెంబర్ ప్లేట్‌తో ఉండడం కూడా వివాదానికి దారితీసింది. అధికారి విధుల కోసం ఎల్లో ప్లేట్ వాహనం వినియోగించాల్సి ఉండగా ప్రయివేట్ వాహనం ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రవాణా శాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గోవిందరావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భైరి అభిలాష్

**ప్రజాపక్షం/ గోవిందరావుపేట:** పసర గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల ఆశోక్ గోవిందరావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భైరి అభిలాషన్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ పార్టీ కోసం అంకిత భావం పనిచేసే కార్యకర్తలకు పదవులు దక్కుతాయని అందుకు భైరి అభిలాష్ నియామకమే నిదర్శమని పేర్కొన్నారు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అభిలాష్ పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో కి తీసుకెళ్లాలని సూచించారు అలాగే యువజన నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ భైరి అభిలాష్‌కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఇస్సార్ ఖాన్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాల నాగమణి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు యువజన నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/గార్ల ;** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గార్ల ఎస్ఐ సాయికుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన వారోత్సవాలలో బాగంగా నిర్వహించినకార్యక్రమంలో ఆయన మాట్లాడతూ,విద్యార్థులు గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు. డ్రగ్స్ అలవాటుగా మారితే వారి జీవితాలను నాశనం చేస్తాయన్నారు. తెలంగాణ రాష్టాన్ని డ్రగ్స్ రహిత రాష్టంగా మార్చెందుకు ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని,విద్యార్దులను చైతన్యవంతులను చేసేందుకు ఈ అవగాహ కార్యక్రమంల చేపట్టామని ఎస్ఐ తెలిపారు. యాంటీ డ్రగ్స్ పోస్టర్‌లను ఉపాధ్యాయులు,విద్యార్దులతో కలిసి ఎస్ఐ ఆవిష్కరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# ములుగులో ఇసుక అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలి: బడే నాగజ్యోతి




**ప్రజాపక్షం/ములుగుః** జిల్లాలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న రూ.4వేల కోట్ల ఇసుక అక్రమాలపై సిబిఐ విచారణ జరిపి నిజానిజాలను వెలికి తీయాలని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. సోమవరం ములుగు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మంత్రి సీతక్కకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. మేడారం జాతర అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. ములుగు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, వేల కోట్ల రూపాయల విలువైన అక్రమ వ్యాపారం వెనుక ఉన్న బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కెటిఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల దృష్టిని అసలు సమస్యల నుండి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గిరిజన సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమయ్యిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకే రాజకీయ విమర్శలు చేస్తున్నారని అన్నారు. కెటిఆర్ ఆరోపణలు అవాస్తవమైతే మంత్రి సీతక్క ములుగు కేంద్రంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన( టిఆర్ఎస్) పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ బలోపేతం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు. మండలంలోని నాయకలు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గోని నివాదాల మధ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్బంగా రాష్ట్ర నాయకలు బానోత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షురాలు కవిత పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తింగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పెర్కోన్నారు. గూడూరు మడంలంలో మాత్రం తమ పార్టీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు అధికార పార్టీకి చెందిన కొందరు నాయకలు అనుచరులు మరియు అధికారులు ప్రయత్నించారని ఆరోపించారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా గద్దెను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు విమర్శించారు. ప్రజాస్వాయ్యంలో రాజకీయ పార్టీలకు తమ జుండాలు ఎగరవేసే హక్కు కూడా లేకుండా చేయడం బాధాకరమని పేర్కోన్నారు. అధికార పార్టీ నాయకలు కక్షపూరిత ధోరణితో వ్యవహరించి తమ పార్టీ ఉనికిని అణచివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని పేర్కోన్నారు. ప్రజల పక్షాన నిలబడి స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని వెల్లడించారు. స్టేట్ అబ్జర్వర్ కిషన్ నాయక్ జిల్లా ఇన్‌చార్జి శ్రీకాంత్ మహబూబాబాద్ ఇన్‌చార్జి గంధసిరి వేణు మండల నాయకులు పోడిసెట్టి సురేష్ శోభ జ్యోతి హర్షిత్ సంతోష్ వుఱు దుర్గాప్రసాద్ మండల గ్రామస్థాయి నాయకలు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డిజిటల్ బోధన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

**ప్రజాపక్షం/తొర్రూరు :** డిజిటల్ బోధన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద రావు అన్నారు. ఇటీవల కాకిరాల హరిప్రసాదరావు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమారం గ్రామానికి చెందిన కుందూరు తిరుమల్‌రెడ్డి సహకారంతో సోమారం గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు సుమారు రూ.80వేల విలువ చేసే ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డులను హరిప్రసాద రావు అందజేశారు. రూ.లక్ష50వేలతో వంటగది, పాఠశాలకు కలర్ పేయింటింగ్ వేయించడంతో పాటు సోలార్, సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా డిజిటల్‌ప్యానెల్ బోర్డును ఎంఈఓ బుచ్చయ్యతో కలిసి ప్రారంభించారు. పాఠశాల హెచ్‌ఎం కె.అశోక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కాకిరాల హరిప్రసాదరావు మాట్లాడుతూ ఇంటర్‌నెట్ అందుబాటులోకి రావడంతో ఉపాధ్యాయులు డిజిటల్ విధానంలో పాఠాలు బోధిస్తున్నారని అన్నారు. డిజిటల్ బోధనతో విద్యార్థులు అవగాహన పెంచుకుంటారని చెప్పారు. విద్యార్థులకు టచ్ స్క్రీన్ ఆధారిత బోర్డు ద్వారా ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు. డిజిటల్ బోధనతో విద్యార్థులకు పాఠాలపై ఆసక్తి, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. స్మార్ట్ క్లాస్‌ల ద్వారా నూతన విషయాలను నేర్చుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. ఊరు బడిని కాపాడుకునేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాను ఎల్లప్పుడు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమారం గ్రామ సర్పంచ్ కె.లింగమూర్తి, ఉప సర్పంచ్ గాంధారి రామచంద్రు, మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, మాజీ ఉప సర్పంచ్ భాషబోయిన ప్రభాకర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం జెల్లా లక్ష్మి నారాయణ, అమ్మ పాఠశాల చైర్ పర్సన్ టి.మౌనిక, వార్డు సభ్యులు కె.రాజు, శ్రీలత, దామోదర్‌గౌడ్, సమ్మక్క, స్థానికులు కె.సహదేవ్, సదానందం పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాపక్షం/గూడూరు;బొద్దుగొండ గ్రామంలో హనుమన్ ఆలయ పరిసరాల అభివృద్ధికి గ్రామస్థులు ముందుకు వచ్చారు. గ్రామ సర్పంచ్ బండి కృష్ణి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో సుమారు రూ 50 వేల వ్యయంతో ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు.ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యం కల్పించడం వర్షాకాలంలో బురద సమస్య లేకుండా చూడడం లక్ష్యంగా ఈ పనులను చేపట్టినట్లు సర్పంచ్ బండి కృష్ణి తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమంల్లో ప్రజల భాగస్వామ్యం ఉండటం అభినందనీయమని ఆయన పెర్కోన్నారు.ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు గజ్జి మహేష్ గ్రామ పెద్దలు మోదుగు వెంకన్న మోదుగు శ్రీకాంత్ దుస్స వెంకన్న చిక్కుల వెంకన్న మోదుగు వెంశటేష్ చిక్కుల సారయ్య వెంకట్‌నారాయణ గజ్జి యాకయ్య ఖాధర్ హూస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల దోపిడీపై చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొదల లవ కుమార్, దాసగాని సుమ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య అనేది పేద, మధ్య తరగతి ప్రజలకు దక్కే ఏకైక ఆయుధం, కానీ ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు లేవన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలలో మరుగుదొడ్లు, మంచినీళ్లు, సైన్స్ ల్యాబ్, ఏర్పాటుచేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా పెద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మానస, మురళి, కృష్ణ, జగన్, అనిల్, నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాల అందుబాటే లక్ష్యం

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లాలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, సన్న ధాన్యాల సాగును ప్రోత్సహించడం లక్ష్యంగా జూన్ 23 నుంచి 30 వరకు అన్ని రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి కె అంబికా సోని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ విత్తన మేళా ద్వారా రైతులు తమ మండల పరిధిలోని రైతు వేదికల వద్దే నాణ్యమైన విత్తనాలు పొందే అవకాశం కలుగుతుందన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న సన్న రకాల వరి సాగును విస్తరించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి ప్రోత్సహిస్తున్న బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటీ సోనా, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715, డబ్ల్యూజీఎల్ 44, జై శారం వంటి ఏడు రకాల వరి విత్తనాలను రైతులు ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఉన్న రైతు వేదికలలో మంగళవారం నుండి విత్తన మేళా కార్యక్రమం ప్రారంభం కానుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ సాంకేతిక సూచనలు పొందాలన్నారు.

## గుత్తికోయ గూడెంలో ఎస్‌పి పర్యటన

**ప్రజాపక్షం/ములుగు:**మండల తోగు గుత్తికోయగూడెంను ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ సందర్శించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా గుత్తికోయ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అటవీ ప్రాంతాల్లోని గూడెలకు రాకపోకలకు అనువుగా మట్టి రోడ్లు వేయించడంతో పాటు అవసరమైన చోట్ల సోలార్ లైట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యువత మెగా జాబ్‌మేళా అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం యువతకు వాలీ బాల్ కిట్లను అందజేశారు. అనంతరం మండల తోగు పాఠశాల ఆవరణలో ఎస్పి, డిఎస్పి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, పస్రా సీఐ దయాకర్, ఎస్ఐలు జగదీష్, తాజుద్దీన్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 25 నుంచి ఇంటింటి ఓటరు ధృవీకరణ సర్వే

**ప్రజాపక్షం/గూడూరు;** గూడూరు మండలంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం(సర్ 2026)లో భాగంగా ఈనెల 25 నుంచి జూలై 24 వరకు ఇంటీంటి ఓటరు ధుబువీకరణ సర్వే నిర్వహించనున్నట్లు తహశీల్థార్ నాగ భవాని తెలిపారు.ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లు వివరాలను సేకరిస్తారని చెప్పారు.సర్వే సందర్బంగా ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి వాటి ద్వారా వ్యక్తిగత వివరాలు సేకరించడం జరుగుతుందిని తెలిపారు.సేకరించిన సమాచారాన్ని ఎన్నికల సంఘం నిర్ధేశించిన విధంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు పెర్కోన్నారు. జూలై 31 న ఓటరు జాబితా మసాయిదాను ప్రచురించనున్నట్లు వెల్లిడించారు.ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాలలో ఏదైనా ఒక పత్రాన్ని అవసరమైన సందర్భంలో అందించాలని ఓటర్లను కోరారు.ఆధార్ కార్డు వివరాలను కేవలం చిరునామా ధ్రువీకరణ మరియు ఓటరు అదే చిరునామాలో నివసిస్తున్నట్లు నిర్ధారించడానికి మాత్రమే ఉపయోగిస్తారని స్పష్టం చేశారు.

## అక్షరభ్యాసం చేసిన సర్పంచ్

### రాజిపేట వెంకటేశ్వర్..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంధ్రంలో స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహించారు. యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలు, గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీకి సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష, అంగన్‌వాడీ టీచర్ నవీన, మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచాగౌడ్, వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేశ్, దొడ్ల అశోక్, బిస్కుంద ఆంజనేయులు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా

### శ్రీధర్ మహేంద్ర

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాక్షులుగా సంగారెడ్డి పట్టణానికి చెందిన శ్రీదర్ మహేంద్ర కి నియామక ఉత్తర్వును జాతీయ బిసి సంక్షేమ సంఘం అద్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, జారీ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పి. ప్రభుగౌడ్, ప్రధాన కార్యదర్శి పార్వతి కృష్ణ, జిల్లా అద్యక్షులు మల్లిఖార్జున్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ సహకారంతో గ్రామాభివృద్ధి

### గుండ్ల మాచునూరి సర్పంచ్ శ్రీహరి



**ప్రజాపక్షం/హత్నూర:** పరిశ్రల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని గుండ్ల మాచునూరు సర్పంచ్ బేగరి శ్రీహరి అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మాచునూరు బొక్కల గూడెం లో ఆరబిందో ఫార్మా కంపెనీ సిఎస్ ఆర్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సోమవారం స్థానిక సర్పంచ్ శ్రీహరి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశ్రమల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అరబిందో ఫార్మా పరిశ్రమ సీఎస్ ఆర్ నిధులతో గ్రామంలో అంగన్వాడీ భవనం అదేవిధంగా త్రాగునీటి కోసం ,వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గుండ్ల మాచునూరు గ్రామ సమగ్రాభివృద్ధి కోసం తను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్, వార్డు సభ్యులు ,గ్రామ పెద్దలు ,యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల తిష్ట

### పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణిలో జాప్యం



**ప్రజాపక్షం/కొల్చారం :** పాఠశబూలలు ప్రారంభమై వారం రోజులు దాటినా మండలంలోని పలుచోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, పోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇంకా అందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వసురం తండా, అంసానిపల్లి, పోతిరెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి తాండ, జలాల్పూర్, కొంగోడు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం కూడా తక్కువగా ఉన్నట్లు గమనించబడింది. జలాల్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఉదయం 9 గంటలు దాటినా ఉపాధ్యాయులు పాఠశాలకు రాకపోవడంతో ఆలస్యంగా ప్రార్థన నిర్వహించినట్లు తెలిసింది. అలాగే అంసానిపల్లి ఉన్నత పాఠశాలలో 10 మంది ఉపాధ్యాయులకు గాను ఆరుగురు మాత్రమే ప్రార్థనకు హాజరయ్యారు. ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారులు మండలాన్ని సందర్శించినప్పటికి ఉపాధ్యాయుల గైర్హాజరు, విద్యార్థుల హాజరు లోపాలపై తగిన చర్యలు కనిపించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ముప్పారం గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని ముప్పారం గ్రామానికి బస్సు సేవలను సోమవారం గ్రామస్థులు ప్రారంభించారు. 20 ఏళ్ల క్రితం గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని కొన్ని కారణాలవల్ల బస్సు సేవలను నిలిపివేశారు. మరల తిరిగి బస్సు సేవలను విద్యార్థుల సౌకర్యార్థం గ్రామస్తులు అధికారులకు తెలియపరచడంతో వారు రెండేళ్ల నుంచి గ్రామానికి బస్సు సేవలను కొనసాగిస్తున్నారు. వేసవికాలంలో నిలిపివేయగా పాఠశాలలు పునప్రారంభమైన నేపథ్యంలో బస్సు సేవలను తిరిగి పునరుద్ధరించారు. ప్రజలందరూ బస్సు సేవలను వినియోగించుకోవాలని గ్రామ పెద్దలు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత, ఉపసర్పంచ్ రమేష్, గ్రామ దాత అంబదాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలను అక్కున చేర్చుకున్న ప్రీ ప్రైమరీ పాఠశాల

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సంచార జీవులుగా జీవిస్తున్న పోచమ్మలోల్ల మరియు బీహార్ ఇటుక బట్టి కార్మికుల పిల్లలను చదువుకు దూరమైతురన్న ఉద్దేశంతో గ్రామ ఉప సర్పంచ్ దేవరాజ్ డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ సహకరంతో ఎనిమిది మంది పిల్లలను నస్కల్ గ్రామ ప్రీ ప్రైమరీ ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎన్ని గ్రామాలు తిరిగిన మాకు మా పిల్లలకు చదువుకోవాలని ఎవరు చెప్పలేదని చదువు గురించి ఈ గ్రామంలో మాకు అవగాహన కల్పించారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులకు వారు నమస్కారాలు తెలిపారు. మా పిల్లలను బాగా చదివించాలని అందరిలో కలిసిమెలిసి ఉండేలా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగరిక, శేఖర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు శ్రీనివాస్ రావు

**ప్రజాపక్షం/రేగోడు:** మెదక్ జిల్లా రేగోడ్ భార్య అక్రమ సంబంధం పెట్టకుని అనుమానంతో హత్య చేసిన ఘటనలో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదు పదివేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాస్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు అయన వివరాల ప్రకారం పెద్ద శంకరం పేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన లక్ష్మ కి సుమారు 20 సంవత్సరాల క్రితం రేగోడ్ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన కూతూరి కేశయ్య తో వివాహం జరిగింది కొంతకాలం సజావుగా సాగిన వీరు దాంపత్యం జీవితంలో భార్య అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో కేశయ్య8 ఏళ్లుగా క్రితం విడిపోయారు లక్ష్మ తల్లిదండ్రుల వద్ద ఉంటూ కూలి పనులు చేస్తూ ఇద్దరు కుమారులను పోషించుకుంటూ జీవనం సాగిస్తుంది 2023 జనవరి 16 న మీనా మామను చూసితి ఆటోలో వస్తుండగా చౌదర్పల్లి సమీపంలో కాపు కాసిన కేశయ్య ఆటోను అడ్డగించి ఆటో డ్రైవర్ను కత్తితో బెదిరించి పంపిచాడు అనంతరం లక్ష్మ పై కత్తితో దాడి చేసే హత్య చేశాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రేగోడ్ పోలీస్టేషల్లో కేసు నమోదు చేశారు దర్యాప్తు చేసిన అల్లాదుర్గం సీఐ జార్జ్ పూర్తి ఆధారాలతో న్యాయస్థానంలో అందజేశారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలోతో నిందితడు కూతురి కేశాయరు దోషిగా నిర్ధారించి జీవిత ఖైధీతో పాటు పదివేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించాని మెదక్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాస్ రావు.

## ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై సమగ్ర నివేదికలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాకు సంబందించిన సమగ్ర నివేదికలను శాఖల వారీగా సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు ,మున్సిపల్ కమీషనర్లు ,రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలును పర్యవేక్షించి సమీక్షించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. సంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక అదికారిగా నియమితులైన ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సీనియరర్ ఐఏఎస్ అధికారి డా. క్రిస్టీన జడ్ చోంగ్రు జిల్లాకు విచ్చేసి ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖలు తమ పరిధిలో గ్రామ ,మండల నియోజకవర్గ ,జిల్లా స్థాయిలలో అలాగే వార్డులు ,మున్సిపల్ పట్టణాలలో నిర్వహించిన గ్రామసభలు ,ప్రత్యేక సమావేశాలు అవగాహన కార్యక్రమాలు తదతర కార్యక్రమాల పూర్తి వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి సోమవారం సాయంత్రపు లోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రగతి ప్రణాళిక సభల సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులు ,సమస్యలు వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు శాఖల వారీగా థీమ్ ఆదారంగా అమలు చేసిన కార్యక్రమాలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్దిదారులకు చేకూరిన ప్రయోజనాలు సాదించిన లక్ష్యాలు తదితర అంశాలను నివేదికల్లో స్పష్టంగా పొందుపరారచాలని సూచించారు. ప్రజాపాలన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి శాఖ బాద్యతయుతంగా వ్యవహరించాలని, నివేదికలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అన్ని శాఖల జిల్లా అధికారులు , మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** చేనేత సహకర సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మహాంకాళి కృష్ణ మూర్తి, ఉపాధ్యక్షుడిగా చందుబట్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా నంశం గారి సంతోష్ కుమార్ ఎన్నిక కాగా, డైరెక్టర్లుగా నందయ్య గారి మధు, నంశం గారి శ్రీనివాస్, ఎర్ర శ్రీహరి, దొడ్ల సంగమేశ్వర్, కుందాలం బుచ్చమ్మ, జంగం రాములు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను చేనేత కార్మికులు, సంఘ సభ్యులు అభినందించారు. చేనేత కార్మికుల సంక్షేమం, సంఘ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలులో సమర్ధకంతంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించి, చేనేత రంగ ప్రగతికి కృషి చేస్తామని తెలిపారు. నూతన ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్షించారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం బుడగ జంగాల వాడలో సోమవారం డాక్టర్ సారిక ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ వచ్చిన పేషంట్లకు బీపీ షుగర్ చెక్ చేసి తగిన మందులు ఇచ్చినట్లు తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో మురికి కాలువలు నీటి గుంతలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా అందరూ ఆరోగ్యంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్, సూపర్వైజర్ నాగమణి, ఏఎన్ఎం హసీనా జేసిల ఆశ వర్కర్ రేణుక కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కమాన్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ నుంచి జూలై 1వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ యంత్ర ప్రతిష్ఠ, కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఆహ్వాన పత్రికను మెదక్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కాంటా రెడ్డి తిరుపతిరెడ్డికి గౌడ సంఘం నాయకులు హైదరాబాదులోని తన నివాసంలో అందజేశారు. కార్యక్రమాలకు హాజరై అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్మెడ మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ సంగు స్వామి, జూపల్లి యాదగౌడ్, నారగౌడ్, స్వామి గౌడ్, బురాని మల్లాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, నాలం బాలగౌడ్, తిరుపతి గౌడ్, చింటూ గౌడ్, గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేసిన సర్పంచ్ అనంత్‌రెడ్డి



**ప్రజాపక్షం /కొండాపూర్ :** కొండాపూర్ మండలంలోని గుంతపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలల 1వ తరగతి నుండి 7 వతరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి తన సొంత నిధులతో బ్యాగులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధే మా లక్ష్యం ,వారి భవిష్యతే మా బాద్యత అనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు ఏ మాత్రంం తీసిపోని విధంగా విద్యా సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్దికి అవసరమైన అన్ని సదుపాయాలను అందించాలనే ఉద్దేశ్యంతో త్వరలోనే యూనిఫాం,డ్రస్సులు ,షూష్ టై బెల్టు, కూడా పంఫిణి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా బ్యాగులు, అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయ బృందం వార్డు సభ్యులు ,గ్రామ పెద్దలు ,యువకులు తలిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శెట్టి సుధాకర్ నియామకం..

**ప్రజాపక్ష/కోహెడ:** మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన వింజపల్లి గ్రామా మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు శెట్టి సుధాకర్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాష్ట్ర రవాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు.ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన శెట్టి సుధాకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి,టిపిసిసి అధ్యక్షులకు,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూకుంట ఆంక్షరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ బావుల వద్ద దొంగల బీభత్సం

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** మండల పరిధిలోని కిష్టంపేట గ్రామ శివారులోని వ్యవసాయ బావుల వద్ద మోటర్ కేబుల్ వైర్లను ఎత్తుకెల్లి దొంగలు భీభత్సం సృష్టించారు.భాధితులు తెలిపిన వివరాల మేరకు కొమురవెల్లి,కిష్టంపేట,గౌరయ్యపల్లి గ్రామాలకు చెందిన సుమారు 17 మంది రైతుల బోరు బావుల మోటర్ల కేబుల్ వైర్లను ట్ చేసుకోని ఎత్తుకెళ్లారని తెలిపారు.ఈ నెలలో వరుసగా మూడు సార్లు దొంగతనం జరిగిందని అన్నారు.సోమవారం స్థానిక పోలీ స్టేషన్‌లో కిష్టంపేటకు చెందిన రైతు బొంగు శ్రీనివాస్ రెడ్డి పిర్యాధు చేసినట్లు తెలిపారు. సిద్దిపేట బాలసదనంను అకస్మీకంగా తనిఖీ చేసిన కలెక్టర్ హైమావతి

## బాలసదనంను ఆకస్మికంగా తనిఖీ చేసిన హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలసదనంను జిల్లా కలెక్టర్ హైమావతి అకస్మీకంగా తనిఖీ చేశారు. కలెక్టర్ విద్యార్థులతో అప్యాయంగా పలకరించారు. కలెక్టర్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉన్న మామిడి చెట్లు,పిల్లలకు పంపిణి చేశారు. భోజనం ఏలా పెడుతున్నారు ? పాఠశాలకు వెళ్తున్నావా ? పలకరించగా ఆహారం బాగా పెడుతున్నారని,రోజుకు స్కూల్‌కు వెళ్తున్నామని తెలిపారు. వానకాలం మొదలైంది కాబట్టి రోజు కాచి చల్చార్చిన నీటిని వేడి,వేడి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. మంచి అలవాట్లను అలవర్చుకొని ఎల్లప్పుడు క్రమశిక్షణతో దైర్యంగా ఉండాలని రోజు యోగ ధ్యానం అలాంటిది తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలన్నారు. మంచి అలవాట్లు అలవర్చుకొని ఎల్లప్పుడు క్రమశిక్షణతో దైర్యంగా ఉండాలని,రోజు యోగ ధ్యానం తప్పనిసరిగ అలవాటు చేసుకోవాలని సూచించారు. రోజు మెనుప్రకారం భోజనం రుచికరమైన పిల్లలకు పెట్టాలన్నారు. అంటు వ్యాధులు రాకుండ బాలసదనం లోపల చెత్తచేదారం. లేకుండ ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని డిడబ్లుఓ శారదను ఆదేశించారు.

# పెండిగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్లను పూర్తి చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండలంలో పెండిగ్‌లో ఉన్న ఆర్ అండ్‌బీ రోడ్లను తక్షనమే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లడుతూ మండల కేంద్రలో రోడ్ల పరిస్థితి అధ్వనంగా తయారయ్యిందని ఎద్దేవా చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరయిన బెజ్జంకిబేగంపేట రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని రోడ్డుపై కంకరపోసి వదిలి వేయడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురై ఆర్థిక పరంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా పోతారం నుండి శనిగరం రోడ్డు గుంతలమయంగా మారిందని అన్నారు. ప్రస్తుత ఎంఎల్‌ఏ అధికాంలోకి వస్తే అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లను త్వరిత గతిన పూర్తి చేస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చి విస్మరించారని అన్నారు.తక్షనమే మండల ప్రజలకు ఇచిచన హామీ మేరకు అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు .అలాగే అన్నపూర్ణ ప్రాజెక్టు ద్వారా మండలంలోని వ్యవసాయ భూములు సస్యశ్యామలం చేయడం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం డి7 కాల్వ ద్వారా రైతుల పొలాలకు నీరు అందించడం కోసం సర్వే చేయించడం జరిగిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పిల్ల కాల్వల ఊసు తీయకపోవడంలో ఆంతర్యమేమిటని అన్నారు. ఇప్పటికైనా రైతుల సంక్షేమం కోసం పిల్ల కాల్వలను యుద్ధప్రాదిపదికన త్వరితగతిన పూర్తి చేయాలని లేని యెడలా రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎంఎల్‌ఏకు ప్రజలే తగిన గుణపాఠం చేబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి కల్లూరి బాలమల్లు,ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు బోనగిరి శ్రావణ్,మండల కార్యదర్శ దొంతరవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో జిల్లాలో 19వేల దరఖాస్తులు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** జిల్లాలో వివిధ శాఖలు సాధించిన పురోగతి,పెండింగ్ సమస్యలపై శాఖల వారిగా సూక్ష్మ స్థాయిలో సమగ్ర సమాచారంతో కూడిన బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేకాధికారి నదీమ్ ఆహ్మద్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించారు. సోమవారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్ హైమావతి,పోలీస్ కమిషనర్ సాధన రశ్మీపేరుమాల్‌తో కలసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాపాలన ప్రత్యేకాధికారి నదీమ్ ఆహ్మద్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అములుపై సిఎం రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమం అమలుకు పర్యావేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక రాష్ట్ర స్థాయి అధికారిని నియమించి, జిల్లాల వారిగా పురోగతిని సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో వార్డు,గ్రామ, మండల సభల ద్వారా 19వేల ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. వానకాలం సీజనల్ వ్యాధులు ప్రభలకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ,వార్డు సభల్లో స్వీకరించిన దరఖాస్తులను స్క్రూటీని , కంప్యూటికరణ ద్వారా 50శాతం పూర్తయినందున, మిగతాది త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో అమలైన ఉత్తమ కార్యక్రమాలు, విజయగాథలకు సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు పంపించటంతో పాటు వాటిని విస్తృతంగా ప్రచారం కల్పిస్తే ఇతర జిల్లాల్లో కూడ అయా విజయగాథలను స్ఫూర్తిని పొందుతారన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయటం మూలంగా ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించటం జరిగిందన్నారు. పింఛన్ల ధరఖాస్తు వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అటవిశాఖ అధికారి సిపిఓ,అదనపు డిసిపి, ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు , మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం.. విత్తనాల మేళ



**ప్రజాపక్షం /గజ్వేల్:** రైతులు విత్తనాల ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రభుత్వ సూచనలను పాటిస్తే మెరుగైన దిగుబడులతో పాటు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని గజ్వేల్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాబు నాయక్ స్పష్టం చేశారు. సోమవారం గజ్వేల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు అవసరమైన, అన్ని రకాల విత్తనాలను రైతు సేవా కేంద్రాలు, గుర్తింపు పొందిన డీలర్ల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం పేర్కొంటున్న సన్న రకం వరి సాగును రైతులు ఎక్కువగా చేపట్టాలని కోరారు. సన్న రకం వరి పండించే రైతులకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మార్కెట్‌లో సన్న బియ్యానికి పెరుగుతున్న డిమాండ్ రైతులకు అదనపు లాభాలను తెచ్చిపెడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షపాతం అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కంది, పెసర, మినుములు, నువ్వులు వంటి పంటలు తక్కువ నీటితో సాగవడంతో పాటు ఖర్చులు తగ్గుతాయని విత్తన మేళా కార్యక్రమంలో వివిధ కంపెనీలకు చెందిన నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంటాయని, గ్రామీణ ప్రాంతాల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సాగుకు అనువైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. శాస్త్రీయ విధానాలు పాటిస్తూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటే రైతులు ఆశించిన దిగుబడులు, ఆదాయం వస్తుందని వివరించారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కుటుంబ కలహాల మూలంగా ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకోని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలంలోని దౌలాపూర్‌లో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలీలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దేశెట్టి రాజు(36) ఇటీవల గృహ నిర్మాణం కోసం ప్రయివేటు రుణసంస్థల నుండి అప్పులు తీసుకున్నారు. తీసుకున్న అప్పు చెల్లింపుల విషయంలో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ క్రమంలో అప్పులు తీర్చేందుకు గ్రామ పెద్దల సూచన మేరకు తమ వ్యవసాయ భూమిలో కొంత భాగం విక్రయించి రుణభారం తీర్చాలని వారు సూచించారు. అయినప్పటికీ భార్యభర్తల మధ్య కలహాలు కొనసాగాయి. దీంతో భార్య కనకలక్ష్మి పుట్టింటికి వెళ్లిపోవడంతో రాజు తీవ్ర మనాస్థాపానికి గురై ఆదివారం రాత్రి తన పడక గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి కుమారుడు, కుమార్తే ఉన్నారు. సోమవారం మృతుని తల్లి దేశెట్టి నర్సమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ జే. కృష్ణారెడ్డి కేసు నమోదు చేసుకోని విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ నూతన కార్యాలయం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**ప్రజాపక్షం / సంగారెడ్డి :** జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరనలో ఏర్పాటు చేసిన నూతన జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో జిల్లా ఆరోగ్య శాఖ కీలక పాత్రపోషిస్తుందని తెలిపారు. నూతన కార్యాలయం ద్వారా శాఖ కార్యకలాపాల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరిగి ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి లలిత దేవి ,కార్యాలయ సిబ్బంది ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాల నిర్మూళనలో అందరు భాగస్వాములు కావాలని జగదేవ్‌పూర్ ఎస్ఐ జే. కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జగదేవ్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంతో శారీరక, మానసిక, సమాజిక, ఆర్థిక దుష్పరిణామాలు జరుగుతాయని, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిర్మూళన కోసం ప్రత్యేకంగా ఈగిల్ (ఈఎజిఎల్ఈ) ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని వివరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వారు టోల్ ఫ్రీ నెంబర్ 1908కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అదేవిధంగా మహిళపై జరుగుతున్న నేరాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు లాంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం చేస్తున్న ఎస్ఐని కళాశాల అధ్యపకులు సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బాలసదన్‌లో అంతర్జాతీయ యోగా కార్యక్రమం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** అంర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి బాలసదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య హాజరై యోగ ప్రాముఖ్యతపై విద్యార్థులకు ,సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలీని అలవర్చుకోవచ్చని ఒత్తిడిని తగ్గించుకుని శారీరక ,మానసిక దృఢత్వాన్ని పెంపోదించుకోవచ్చని తెలిపారు. అనంతరం బాలసదన్‌లోని పిల్లల సంక్షేమం పై ఆమె ప్రత్యేకంగా దృష్టి సారించారు. బాలసదన్‌లో ఉన్న పిల్లల పూర్తి బాద్యత అదికారులదేనని పేర్కొంటు వారికి నాణ్యమైన విద్య మెరుగైన ఆరోగ్య సేవలు భద్రత ,కల్పించాలని సిబ్బందికి సూచించారు. పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించడంతో పాటు వారిని సొంత పిల్లలుగా బావించి ప్రేమాభిమానలతో చూసుకోవాలని సూచించారు. న్యాయ పరమైన సమస్యలు ఎదుర్కొంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అవసరమైన వారు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో బాలసదన్ విద్యార్థులు ,సిబ్బంది ఉత్సహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు.